


www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

శుక్రవారం 20, సెప్టెంబర్ 2024 పేజీలు : 3


# సాగర కాలువ గండ్లను యుద్ధ ప్రాతిపదికన పూడ్చాలి

- ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ ని కోరిన మంత్రి తుమ్మల
- అధికారులు అలసత్వం వీడాలి
- ఏ ఒక్క రైతుకు నష్టం లేకుండా చూడాలి ..
- రెండు రోజుల్లో మరమ్మత్తులు పూర్తి చేయాలి
- అధికారులకు మంత్రి తమ్మల ఆదేశం..


వివరాలు 2లో...




సాగర్ ఎడమ కాలువ గండ్లను యుద్ధ ప్రాతిపదికన పూడ్చాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్కు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. రాష్ట్రంలో తుఫాను ప్రభావంతో వరదల వల్ల నాగార్జున సాగర్ ఎడమ కాలువ కు గండ్లు పడ్డాయని కాలువమరమ్మత్తు పనులు త్వరగా తన చేపట్టాలని ఆయన కోరారు. ఈ మేరకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా కు సూచించారు. కాలువ మరమ్మత్తులు పనులు నత్తనడకన సాగుతూ ఉండటంతో మంత్రి తుమ్మల అధికార యంత్రాంగంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతాంగంకు నష్టం లేకుండా పంటలు ఎండి పోకుండా ఇరిగేషన్ అధికారులు రెండు రోజుల్లో మరమ్మత్తు పనులు పూర్తి చేసి సాగర్ ఆయకట్టు కు నీరు విడుదల చేయాలని మంత్రి తుమ్మల సూచించారు.

ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్)

## యూడైస్ పోర్టల్‌లో సమాచారాన్ని పక్కాగా నమోదు చేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ
- ప్రాథమిక పాఠశాలల్లో పిల్లలకు గుడ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పన
- ప్రతి నెల మూడవ శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహణ
- యూడైస్ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్

ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్): యూడైస్ పోర్టల్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్)లో విద్యా సంస్థల సమాచారాన్ని పక్కాగా నమోదు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో మిగతా2 లో..




## మరణించిన పోలీసుల కుటుంబాలకు అండగా ఉంటాం

గుండెపోటుతో మరణించిన పోలీస్ కుటుంబాలకు చెక్కులను పంపిణీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు


2లో..




# ఆర్థికంగా ఎదిగేందుకు స్వయం సహాయక సంఘాలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి..





**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- మార్కెట్ లో డిమాండ్ ఉన్న వ్యాపారాలను ప్రారంభించాలి..**

**- మండల సమైఖ్య భవనంలో వెంటనే అదనపు టాయిలెట్ నిర్మాణానికి చర్యలు..**

**- ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందే దిశగా కృషి..**

**- కూసుమంచి మండల సమైఖ్య భవనంలో జీవన జ్యోతి మండల సమాఖ్య 18వ వార్షిక సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..**

**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 19 (అక్షరంన్యూస్):** ఆర్థికంగా ఎదిగేందుకు స్వయం సహాయక సంఘాలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కూసుమంచి మండల ఎంపీడీవో కార్యాలయం వద్ద మండల సమైఖ్య భవనంలో నిర్వహించిన జీవన జ్యోతి మండల సమాఖ్య 18 వ వార్షిక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మహిళా సంఘాల యొక్క ప్రాముఖ్యత, మహిళా సంఘాలు పాటించాల్సిన పంచ సూత్రాలు, తదితర అంశాలను వివరించారు. మహిళా సంఘాలు బ్యాంకుల ద్వారా అందే రుణాలతో వ్యాపారాలు చేసి లాభాలు పొందాలని, దీని వల్ల మహిళలు ఆర్థికంగా స్వాలంభన సాధిస్తారని అన్నారు. మార్కెట్ లో ప్రస్తుతం డిమాండ్ ఉండి పెట్టుబడి పెడితే నడిచే, మంచి లాభాలు వచ్చే వ్యాపారాలను మహిళా సంఘాలు ఎన్నుకోవాలని, లాభదాయక వ్యాపారాలపై చర్చించుకునేందుకు మహిళా సంఘాలు రెగ్యులర్ గా సమావేశాలు నిర్వహించు కోవాలని అన్నారు. మనం ప్రారంభించే వ్యాపార యూనిట్ మన దగ్గర లాభాలతో నడుస్తుందో లేదో ముందస్తుగా పరిశీలించుకోవాలని, అలాగే అందుబాటులో ఉన్న వనరులకు కొంత తోడ్పాటు అందిస్తే వచ్చే లాభాలను సైతం పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. వ్యాపారాలు ప్రారంభించే సమయంలో, అందులో గల అన్ని అంశాలపై సంపూర్ణ అవగాహన పెంచుకునే ప్రయత్నం చేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘాలుగా మనల్ని నలుగురు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సమాజం అభివృద్ధికి సైతం మహిళా సంఘాలు దోహదపడాలని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే అడ్డుకోవాలని, గంజాయి, డ్రగ్స్ వినియోగంపై సమాచారం అందితే వెంటనే సమాచారం అందించాలని కలెక్టర్ కోరారు. రాబోయే మండల సమైఖ్య సమావేశాల్లో వైద్య అధికారులు, వ్యవసాయ అధికారులు, ఇతర అధికారులు వస్తారని అవసరమైన సమాచారం, సందేహాలు అడిగి తెలుసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి 60 శాతానికి పైగా బిల్లులు చెల్లించామని, మరో 15 రోజుల్లో పెండింగ్ బిల్లుల చెల్లింపుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. మండల సమైఖ్య భవనంలో అదనపు టాయిలెట్ నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు రూపొందించి, పనులు ప్రారంభించాలని కలెక్టర్ ఏపిఎం ను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల హాజరుపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని, విద్యార్థులకు బేస్ లైన్ పరీక్ష నిర్వహించి వెనుకబడిన వారిపై శ్రద్ధ వహిస్తూ వారి విద్యా ప్రమాణాలు పెరిగే దిశగా కృషి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సరిగ్గా హాజరు కాకపోతే మహిళా సంఘాల సభ్యులు వెంటనే ఎంఈఓ లకు సమాచారం అందజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థికి పాఠ్యాంశాలు అర్థమయ్యే విధంగా తరగతి గదిలో బోధించే విధానాన్ని మార్పు వచ్చేలా కృషి చేస్తున్నామని, ప్రతి నెల మూడవ శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని, విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలని అన్నారు.

ప్రైవేట్ కంటే ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు వస్తున్నాయని, మంచి నైపుణ్యం, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్నారని, ప్రస్తుతం ఉన్న లోపాలను సైతం సవరించే దిశగా చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చదివించాలని కలెక్టర్ కోరారు.

అంతకుముందు కలెక్టర్, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద కూసుమంచి మండలం జుజ్జులరావుపేట గ్రామంలో బిఎన్ఆర్ నాటుకోళ్ల ఫామ్, గట్టు సింగారం లో మిల్క్ డెయిరీ లకు ప్రారంభోత్సవం చేశారు. యూనిట్ ప్రారంభానికి కారణం, అనుభవం, యూనిట్ లో ఖర్చు, శ్రమ, ఎంత ఆదాయం వస్తున్నది, మార్కెటింగ్ తదితర విషయాలన్నీ అడిగి తెలుసుకున్నారు. జుజ్జుల్ రావుపేట లోని నాటు కోళ్ళ ఫారం ప్రోప్రయిటర్ రాణి, నాటుకోళ్ల ఫారం తో పాటు, డెయిరీ, రొయ్యల చెరువు, ఆర్గానిక్ పద్ధతిలో వరి సాగు వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాటు కోడి పిల్లలు ఎక్కడి నుండి తెస్తున్నది, వ్యాధి నియంత్రణ కోసం చర్యలు, దాణా, అగుతున్న మొత్తం ఖర్చు, మార్కెటింగ్ ఎక్కడ చేస్తున్నది, ఎంతమేర ఆదాయం పొందుతున్నది వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాటు కోళ్ళ పెంపకం, రొయ్యల చెరువు, డెయిరీ యూనిట్లు, ఆర్గానిక్ వరి వ్యవసాయం ఒక దానికి ఒకటి సంబంధం ఉన్న యూనిట్లు చేపట్టడంపై కలెక్టర్ అభినందించారు. జిల్లాలో 10 మంది ఆసక్తి గల, ఖచ్చితంగా యూనిట్లు నెలకొల్పే వారిని గుర్తించి, అవగాహన, స్ఫూర్తి కోసం రాణి వద్దకు పంపే ప్రణాళిక చేయాలని డిఆర్డీవో ని కలెక్టర్ ఆదేశించారు. యూనిట్ల ఇన్సూరెన్స్ ప్రక్రియ కు చర్యలు తీసుకోవాలని, ప్రకృతి విపత్తులు, ప్రమాదాల వల్ల నష్టం కలిగితే, ఇన్సూరెన్స్ తో ఊరట లభిస్తుందని కలెక్టర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరోద్దీన్, కూసుమంచి ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి, తహసీల్దార్ సురేష్, అధికారులు, డిఆర్డీఏ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యూడైస్ పోర్టల్‌లో సమాచారాన్ని పక్కాగా నమోదు చేయాలి



యూడైస్ పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. పాఠశాలలకు, కళాశాలలకు సంబంధించిన సమాచారం ఆన్ లైన్ లో యుడైస్ లో నమోదు చేసే ప్రక్రియ , తదితర వివరాలను అధికారులు అదనపు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ,లి ప్రాథమిక పాఠశాలలు, అప్పర్ ప్రైమరీ స్కూల్స్, ఉన్నత పాఠశాలలు, కళాశాలల సంపూర్ణ సమాచారాన్ని యుడైస్ పోర్టల్ లో నమోదు చేయాలని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన సమాచారాన్ని కూడా తప్పనిసరిగా అందజేయాలని, సరైన సమాచారం సేకరించాలని అదనపు కలెక్టర్ అన్నారు. యుడైస్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసేందుకు అవసరమైన సమాచారాన్ని ప్రైవేటు విద్యాసంస్థలు అధికారులకు అందజేసి సంపూర్ణంగా సహకరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రైవేట్ పాఠశాలలోని స్కూల్ బస్సుల డ్రైవర్లందరికీ ట్రాఫిక్ నియమ నిబంధనలు, చిన్నపిల్లలు వాహనంలో ఉన్నప్పుడు పాటించాల్సిన విధానాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్, జిల్లా యంత్రాంగం సంయుక్తంగా ప్రైవేటు పాఠశాలల డ్రైవర్లకు హెల్త్ చెకప్ నిర్వహించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే డ్రైవర్లందరికి డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నాయా లేవో చెక్ చేయాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రాథమిక పాఠశాలల్లో గుడ్, బ్యాడ్ టచ్ లపై టీచర్లు పిల్లలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ప్రతి నెల మూడవ శనివారం పాఠశాలలో పేరెంట్, టీచర్స్ మీటింగ్ పకడ్బందీగా నిర్వహించాలని, తరగతి గదులలో టీఎల్ఎం ప్రకారం విద్యాబోధన జరగాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, మోడల్ పాఠశాలలో పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు విద్యార్థులకు అవసరమైన మెటీరియల్స్, ఇతర శిక్షణ అందించేందుకు ప్రణాళిక రూపొందించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖరశర్మ, డి.డి. సోషల్ వెల్ఫేర్ కె. సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఆర్.సి.ఓ.లు, ఆర్ఎంఓ రాజశేఖర్, ఏఎంఓ రవి, ప్రోగ్రామ్ అధికారి రామకృష్ణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వెదురుగట్టలో జరిగిన ఆరోగ్య మహిళ కార్యక్రమం



**చొప్పదండి /కరీంనగర్, సెప్టెంబర్ 19 (అక్షరం న్యూస్ ):** చొప్పదండి మండలం లోని వెదురుగట్ట గ్రామంలో ఆరోగ్య మహిళా కార్యక్రమం నిర్వహించారు. ఈయొక్క ఆరోగ్య మహిళా కార్యక్రమం లో మహిళలు తమ ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తీసుకునే ఆహారం గూర్చి వివరించారు. ఈ కార్యక్రమం లో వైద్యురాలు అశ్విత, అంగన్వాడీ సూపర్ వైజర్ శ్రీదేవి, అంగన్వాడీ టీచర్ రమాదేవి,ఆశా వర్కర్, మహిళలు పాల్గొన్నారు

## సాగర కాలువ గండ్లను యుద్ధ ప్రాతిపదికన పూడ్చాలి

(మొదటి పేజీ తరువాయి)



అధికారుల నిర్లక్ష్యం వల్ల ఏ ఒక్కరైతుకు ఇబ్బంది కలగకూడదని సూచించారు. యుద్ద ప్రాతిపదికన పనులు చేపట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నీటి వృధాను అరికట్టేందుకు ఎక్కడా కూడా గండ్లు లేకుండా చూడాలన్నారు. కాలువ కట్టలను పటిష్టం చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా అధికార యంత్రాంగం పరివేక్షించాలని సూచించారు. చివరి ఆయకట్టు రైతులకు నిరందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వ లక్ష్యం కనుగొనంగా ప్రతి ఒక్క అధికారి సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## మరణించిన పోలీసుల కుటుంబాలకు అండగా ఉంటాం

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ సెప్టెంబర్.19/ అక్షరం న్యూస్:** మరణించిన పోలీసుల కుటుంబాలకు అండగా ఉంటామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హామీ ఇచ్చారు. దమ్మపేట పోలీస్ స్టేషన్లో విధులు నిర్వరస్తూ గుండెపోటుతో ఇటీవల మరణించిన ఏఎస్సై చీమా కుటుంబానికి మరియు చంద్రుగొండ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ గుండెపోటు కారణంగా మరణించిన ఏఎస్సై శ్రీనివాసరావు కుటుంబాలకు గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజు చెక్కుల రూపంలో భద్రతా సంక్షేమ నిధి నుండి చేయూత ఫండ్ ద్వారా ఒక్కొక్కరికి రూ. 1,00,000/-(లక్ష రూపాయల) నగదును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో నిరంతరం విధులు నిర్వర్తించే అధికారులు మరియు సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మరణించిన పోలీసుల కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. ప్రభుత్వం తరపున మరణించిన పోలీసుల కుటుంబాలకు అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, కార్యాలయ సూపరింటెండెంట్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మలకు హాజరైన ఎమ్మెల్యే పాయం



**భద్రాద్రికొత్తగూడెం, పినపాక, సెప్టెంబర్19(అక్షరంన్యూస్):**పినపాక మండల కేంద్రంలో గురువారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విప్పలగుంపు గ్రామానికి చెందిన కొమరం చంద్రయ్య, అమరారం గ్రామానికి చెందిన యాలం పెంటయ్య దొర దశదినకర్మలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కోర్స ఆనంద్, పొట్లపల్లి మాజీ ఉపసర్పంచ్ కస్తూర్ లింగయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, మధుసూదన్ రెడ్డి, దాట్ల రాజేష్, ఏడుల్ల యేసు బాబు, మద్దెల సమ్మయ్య, సర్పంచ్ ఈసం భవతి, తోలం కళ్యాణి, ఉడుముల రవీందర్ రెడ్డి, నవాతి శీను, ఆర్ఎం నవీన్, బండారు సాంబయ్య, తోలం అర్జున్ మొదలైన వారు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల నాయకు లతో సమీక్ష సమావేశం



**జనగామజిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), సెప్టెంబరు 19:**గ్రామ పంచాయతీ ఎన్నికల నిమిత్తం వార్డుల వారీగా ఓటరు జాబితా తయారీకి రాజకీయ పార్టీల నాయకులందరూ సహకరించాలని ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాసులు అన్నారు. మండల పరిషత్ సమావేశ మం దిరంలో వివిధ రాజకీయ పార్టీల నాయకలతో గురువారం జరిగిన సమావేశంలో రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి వార్డుల వారీగా ఓటరు జాబితా తయారీపై అధికార్డులు పలువురితో చర్చించి సలహాలు, సూచనలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జి.శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలోని 36 గ్రామ పంచాయతీల్లో ఈ నెల 13న ము సాయిదా ఓటరు జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచామని, చివరి ఓటరు జాబితాలో ఎలాంటి తప్పలకు అస్కారం లేకుండా సమర్థవంతంగా తయారు చేయడానికి కృషి చేస్తున్నామని అన్నారు. ముసాయిదా ఓటరు జాబితాను రాజకీయ పార్టీల నాయకులు నిశితంగా పరిశీలించి ఈ నెల 21 వరకు సలహాలు, సూచనలను పంచాయతీ కార్యదర్శులకు అందిం చాలని కోరారు. ఈ నెల 28న తుది ఓటరు జాబితాను ప్రచురిస్తారని తెలిపారు. సమావేశంలో పంచాయతీపి ఒ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్ విమల, ఏఎస్ఐ కట్టమల్లు తో పాటు వివిధ పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి







**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/సెప్టెంబర్ 19 (అక్షరం న్యూస్):** రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి బుధవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు.గంభీరావుపేట మండలం దోసలగూడెం కాలనీకి చెందిన బరిగేలా కిషన్ (40) అనే వ్యక్తి 45 రోజుల క్రితం కామారెడ్డి జిల్లా మాచారెడ్డి కి వెళ్లి తిరిగి వస్తుండగా నర్మాల గ్రామ శివారులో దుబ్బాక-కామారెడ్డి ప్రధాన మార్గంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డుప్రమాదంలో తీవ్రగాయాలపాల య్యాడు .వెంటనే స్థానికులు సిరిసిల్లకు తరలించారు.మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు.అక్కడి నుండి నిజామాబాదుకు తరలించారు.నిజామాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,బాలకృష్ణ పార్థివ దేహానికి పూలం మాల వేసి నివాళులర్పించారు.కుటుంబాని పరమశించారు మృతుడికి భార్య సుమలత కుమారుడు ఉన్నారు.వీరి వెంట గంభీరావుపేట మండలం బారాస అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్,పట్టణ అధ్యక్షులు పెద్దవేని వెంకటి.మాజీ ఎంపిటిలు.ఏగదండి స్వామి లింగం యాదవ్.గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ తాజా మాజీ వార్డు సభ్యురాలు పీట్ల శ్రీమతి. మండల ప్రధాన కార్యదర్శి గంధ్యాడపు రాజు,సీనియర్ నాయకులు కొమీరి శెట్టి లక్ష్మణ్,మరియు ముచ్చర్ల మాజీ సర్పంచ్ చెవుల మల్లేశం.ముస్తఫా నగర్ మాజీ వార్డ్ మెంబర్ బండ రమేష్ పాల్గొన్నారు.ప్రభుత్వం వీరి కుటుంబాన్ని ఆదుకోవాలని బంధువులు గ్రామస్తులు కోరుతున్నారు.

### అనారోగ్యంతో టీఆర్ఎస్ నాయకుడు మృతి

లింగన్నపేట గ్రామంలో బుర్ర శ్రీనివాస్ గత కొద్ది రోజులు గా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షులు మరియు సెస్ మెంబర్ గాపని చేశారు.శ్రీనివాస్ మృతితో బిఆర్ఎస్ పార్టీకి మరియు కుటుంబానికి తీరని లోటుగా మారింది మృతుడికి భార్య.ఇద్దరు కూతుర్లు.కూతురు ప్రసన్న (26)కూతురు సుస్మిత(21)ఉన్నారు.ప్రభుత్వం వీరిని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఎన్నికల నేపథ్యంలో రాజకీయ నాయకులతో ప్రత్యేక సమావేశం

**-పినపాక ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు**

**-అన్ని పార్టీల నాయకులకు ఆహ్వానం**

**-ఓటర్ల స్లిప్పులలో తప్పులను గుర్తించండి**



**భద్రాద్రికొత్తగూడెం, పినపాక, సెప్టెంబర్19 (అక్షరంన్యూస్):**రానున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పలు రాజకీయ పార్టీ నాయకులతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులలో జరగనున్న పంచాయతీ ఎన్నికలలో ముందస్తుగా వార్డులలోని వాటర్ స్లిప్పులను పరిశీలించాలని రాజకీయ పార్టీల నాయకులను కోరారు. ఏమైనా అభ్యంతరం ఉంటే తెలపాలన్నారు. ఎన్నికల సందర్భంగా అధికారులకు, రాజకీయ నాయకుల సహకరించాలని అన్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకే సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వార్డుల పరిధిలోనే వాటర్ స్లిప్పులలో గ్రామపంచాయతీ పరిధిలోని ఓటర్లను గుర్తించాలన్నారు. గ్రామాల పరిధిలో వేరువేరు ఓటర్లు ఉంటే తెలపాలన్నారు. అధికారులు, రాజకీయ నాయకులు సమన్యాయంతో వెళితే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం, నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు బసీరుద్దీన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు ధూళిపూడి శివప్రసాద్, సిపిఎం మండల కన్వీనర్ నిమ్మల వెంకన్న, టిడిపి మండల అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు, సిపిఎంఎల్ పార్టీ నాయకులు మధుసూదన్ రెడ్డి, చెట్టిపల్లి నాగేశ్వరరావు మొదలైన వారు పాల్గొన్నారు.

# మండల స్థాయి క్రీడలలో సత్తా చాటిన రాధిక స్కూల్ విద్యార్థులు

**- క్రీడాకారులను అభినందించిన కరస్పాండెంట్ గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి...**

**భద్రాద్రికొత్తగూడెం, పినపాక,సెప్టెంబర్ 19(అక్షరంన్యూస్):**మండలంలోని జనంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన మండల స్థాయి క్రీడలలో రాధిక స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్య ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యం అన్నారు. రాధిక స్కూల్ విద్యార్థులు 10వ తరగతిలో రాష్ట్రస్థాయి ర్యాంకులతో పాటు క్రీడలలో కూడా ముందుంటారని ఈ మండల స్థాయి క్రీడల్లో రుజువైందన్నారు. ప్రతిరోజు క్రీడలు, వ్యాయామం వల్ల మానసిక స్థితి మెరుగుపడడంతోపాటు శరీరం దృఢంగా తయారవడం వల్ల ప్రతి రోజూ చురుకుగా ఉంటారని అన్నారు. ఈ మండల స్థాయి క్రీడలలో కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించడం సంతోషంగా ఉందన్నారు. అంతేకాకుండా మండల స్థాయి నుండి జోనల్ స్థాయి క్రీడలకు సీనియర్ విభాగంలో ఏడుగురు క్రీడాకారులు జూనియర్స్ విభాగంలో ఆరుగురు క్రీడాకారులు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు చింతకుంట జయసింహారెడ్డి, సంపత్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ నిరోషా, పాఠశాల ప్రిన్సిపల్ సాజీమన్, పి ఈ టి మహేష్, ఇంచార్జ్ టీచర్లు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు గెలిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

